# భారత ఆర్థిక వ్యవస్థ

## సహజ వనరులు

### నదులు

నదీ పరీవాహక ప్రాంతాలు ఎన్నో నాగరికతలకు పుట్టినిళ్లు. అలాంటి నదులు ఎక్కడ పుట్టాయి... ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తున్నాయి... వాటి ఉప నదులు ఏవి... ఆ నదుల మీద నిర్మించిన ప్రాజెక్టులు ఏవి... ఆ ప్రాజెక్టుల ద్వారా ఏయే రాష్ట్రాలు లబ్ధి పొందుతున్నాయి? ఇలాంటి విషయాలను గుర్తుంచుకుంటే పోటీ పరీక్షల్లో మార్కులు సంపాదించడం కూడా నదీ ప్రయాణంలా హాయిగా సాగిపోతుంది.

★ నదుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం ఏది?

జ: పొటమాలజీ

★ మన దేశంలోని నదులు ఎన్ని రకాలు?

జ: 1) హిమాలయ నదులు

2) ద్వీపకల్ప నదులు

★ హిమాలయ నదులు ఏవి?

జ: గంగా, సింధు, బ్రహ్మపుత్ర, సట్లెజ్

★ సింధు నది జన్మ స్థానం ఏది?

జ: మానస సరోవరం (2885 కి.మీ. పొడువు)

★ సింధూ నది అరేబియా సముద్రంలో ఏ ప్రాంతం వద్ద కలుస్తుంది?

జ: కరాచి (పాకిస్థాన్)

★ సింధు నది ఉప నదులు ఏవి?

జ: జీలం, రాబి, బియాస్, సట్లెజ్, చీనాబ్

★ గంగానది గురించి తెలపండి.

జ: 1. ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి, హిమానీ నదం వద్ద జన్మించింది.

2. పొడవు 2525 కి.మీ.

3. బంగ్లాదేశ్ గంగాసాగర్ సమీపంలో బంగాళాఖాతంలో కలుస్తుంది.

★ గంగానది ఉప నదులు ఏవి?

జ: యమున, సోన్, దామోదర్, కోసి, గంగర్, గండక్, రామ్‌గంగా

★ గంగానదిని బంగ్లాదేశ్‌లో ఏమంటారు?

జ: పద్మావతి

★ గంగానది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది?

జ: ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, పశ్చిమ్ బెంగాల్

★ యమునా నది గురించి తెలపండి.

జ: 1. ఉత్తరాఖండ్ ఘరివార్ కొండల్లో యమునోత్రి అనే హిమానీనదంలో జన్మించింది.

2. 1326 కి.మీ. పొడవు.

3. ఉత్తర్ ప్రదేశ్‌లోని అలహాబాద్ వద్ద గంగానదిలో కలుస్తుంది.

★ యమునా నది ఉప నదులు ఏవి?

జ: చంబల్, బెట్వా, కేన్

★ బ్రహ్మపుత్ర నదికి సంబంధించిన అంశాలను తెలపండి.

జ: పుట్టుక – మానస సరోవరం

పొడవు – 2900 కి.మీ.

కలిసేచోటు – బంగాళాఖాతం (గంగాసాగర్ – బంగ్లాదేశ్ వద్ద)

ఉపనదులు – దిబంగ్, తీస్తా, లొత్సాంగే

★ గోదావరి నది విశేషాలు ఏవి?

జ: పుట్టుక: నాసిక్ (మహారాష్ట్ర)

ఉప నదులు – మంజీర, ప్రాణహిత, కిన్నెరసాని, ఇంద్రావతి, శబరి, సీలేరు, వార్ధా

★ ద్వీపకల్ప నదులు ఏవి?

జ: గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంశధార, నాగావళి, మహానది

★ గోదావరి నదికి ఉన్న ఇతర పేర్లు ఏవి?

జ: దక్షిణ గంగ, వృద్ధ గంగ, ఇండియన్ రైన్

★ కృష్ణా నది ఎక్కడ జన్మించింది?

జ: మహాబలేశ్వరం (మహారాష్ట్ర)

★ కృష్ణానది పొడవు ఎంత?

జ: 1440 కి.మీ.

★ యమునా నది పొడవు ఎంత?

జ: 1376 కి.మీ.

★ కావేరి నదీ పరివాహక ప్రాంతం ఎంత?

జ: 81,155 కి.మీ.

★ కృష్ణానది ఉప నదులు ఏవి?

జ: మలప్రభ, యెర్ల, తుంగభద్ర, దిండి, పంచగంగ, మూసీ, పాలేరు, కోయనా, ఘటప్రభ, బీమా, మున్నేరు

★ తుంగభద్రా నది ప్రధానాంశాలు ఏవి?

జ: 1. పుట్టుక – కర్ణాటకలోని వరాహ కొండలు.

2. పొడవు – 541 కి.మీ.

3. ఉపనదులు – హంద్రి, కుంద్రు, హగరి.

★ కావేరి నది ఎక్కడ జన్మించింది?

జ: కర్ణాటక కూర్గ్‌లోని బ్రహ్మగిరులు

★ భారత్‌లో మొదటి జల విద్యుత్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు?

జ: కావేరి (1902) – శివసముద్రం వద్ద

★ మహానది ఎక్కడ జన్మించింది?

జ: ఛత్తీస్‌గఢ్ బస్తర్ జిల్లా (857 కి.మీ. పొడవు)

★ 'ఒడిశా దుఃఖదాయని' అని ఏ నదిని పిలుస్తారు?

జ: బ్రహ్మణి

★ ప్రపంచంలో అతి పొడవైన హీరాకుడ్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు?

జ: మహానది

★ దువన్‌దారా జలపాతం ఏ నదిపై ఉంది?

జ: నర్మదా నది

★ నర్మదా నది విశేషాలు ఏవి?

జ: పుట్టుక – అమర్‌కంటక్ శిఖరం
(ఛత్తీస్‌గఢ్ – మైకాల్ కొండలు)
పొడవు – 1312 కి.మీ.
కలిసే ప్రాంతం – అరేబియా సముద్రం (కాంబె – గుజరాత్)
ఉప నదులు – బంజార్, షార్, షక్కర్, తవా, కుంది

★ జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?

జ: శరావతి

★ మంజీరా నది పొడవు ఎంత?

జ: 644 కి.మీ.

★ తపతి నది విశేషాలు ఏవి?

జ: పుట్టుక: ముల్తాయ్ కొండలు (మధ్యప్రదేశ్)
పొడవు – 730 కి.మీ.
ఉపనదులు – పూర్ణా, గిర్నా, సప్రా, గిప్రా, అమరావతి

★ ఉకాయ్ ప్రాజెక్ట్ ఏ నదిపై ఉంది?

జ: తపతి

★ డుడుమా జలపాతం ఏ నదిపై ఉంది?

జ: మాచ్‌ఖండ్

★ ప్రాణహిత నది జన్మస్థలం ఏది?

జ: సాత్పురా పర్వతాలు (మధ్యప్రదేశ్)

★ రామ్‌గంగా నది జన్మస్థలం ఎక్కడ ఉంది?

జ: ఘర్‌వాల్ (ఉత్తరాఖండ్)

★ లూని, బానీ నదులు ఎక్కడ ఉన్నాయి?

జ: రాజస్థాన్

★ సోన్ నది జన్మ స్థలం ఏది?

జ: అమర్‌కంటక్ (మధ్యప్రదేశ్)

www.eenadupratibha.net

**నది - పొడవు (కి.మీ)**

బ్రహ్మపుత్ర – 2900, సింధు – 2800, గంగా – 2525, గోదావరి – 1465, సట్లెజ్ – 1450, కృష్ణా – 1400 యమున – 1376, నర్మద – 1312.

**ప్రాజెక్టులు**

★ దేశంలో అతిపెద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు?

జ: భాక్రానంగల్

★ చంబల్ ప్రాజెక్టులో ఉన్న ఉప పథకాలు ఏవి?

జ: 1. గాందసాగర్

2. రాణాప్రతాప్ సాగర్

3. జవహర్‌సాగర్

★ గండక్ అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఎక్కడ ఉంది?

జ: (వాల్మీకీనగర్) బిహార్/ ఉత్తర్ ప్రదేశ్, నేపాల్

★ కోసి ప్రాజెక్టును ఎక్కడ నిర్మించారు?

జ: బిహార్ (హనుమాన్‌సాగర్) – నేపాల్

★ రాజస్థాన్ కాలువను ఏ పేరుతో పిలుస్తారు?

జ: ఇందిరా గాంధీ

**వివాదాస్పద ప్రాజెక్టులు**

| ప్రాజెక్టు | రాష్ట్రాలు |
|---|---|
| ముళ్లపెరియార్ | కేరళ, తమిళనాడు |
| మెట్లూరు | కర్ణాటక, తమిళనాడు |
| ఆల్మట్టి | కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ |
| తుంగభద్ర | కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ |
| బాబ్లీ | మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ |

| **ప్రాజెక్టుపేరు** | **నది** | **రాష్ట్రాలు** |
|---|---|---|
| భాక్రానంగల్ | సట్లెజ్ | పంజాబ్, హరియాణా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ |
| బియాస్ | బియాస్ | పంజాబ్, హరియాణా, రాజస్థాన్ |
| బాగ్లీహర్ | చినాబ్ | జమ్మూ కశ్మీర్/ పాక్ |
| బాబ్లీ | గోదావరి | మహారాష్ట్ర/ తెలంగాణ |
| ఆల్మట్టి | కృష్ణా | కర్ణాటక/ఆంధ్రప్రదేశ్ |
| దామోదర్ | దామోదర్ | పశ్చిమ్ బెంగాల్, ఝార్ఖండ్ |
| ఫరాక్కా | గంగా | పశ్చిమ్ బెంగాల్, |

| | | |
|---|---|---|
| గండక్ | గండక్ | బిహార్/ ఉత్తర్‌ప్రదేశ్ - నేపాల్ |
| హీరాకుడ్ | మహానది | ఒడిశా |
| ఇడుక్కి | పెరియార్ | కేరళ |
| కోసి | కోసి | బిహార్ |
| మెట్టూరు | పైకార | తమిళనాడు |
| మయురాక్షి | మయురాక్షి | పశ్చిమ్ బెంగాల్ |
| రామ్‌గంగా | రామ్‌గంగా | ఉత్తర్ ప్రదేశ్ |
| నాగార్జునసాగర్ | కృష్ణా | తెలంగాణ |
| రాజస్థాన్ | కెనాల్ | బియాస్/ సట్లెజ్ - రాజస్థాన్ |
| సింగూరు | మంజీర | తెలంగాణ |
| తుంగభద్ర | తుంగభద్ర | కర్ణాటక/ఆంధ్రప్రదేశ్ |
| తెహ్రీ | భగీరథి | ఉత్తరాఖండ్ |
| ఉకాయ్ | తపతి | గుజరాత్ |
| నర్మదా | నర్మదా | గుజరాత్ |

**ఖనిజాలు**

★ ఖనిజాలు అంటే ఏమిటి?

జ: రెండు లేదా అంతకంటే ఎక్కువ మూలకాల సమ్మేళనంతో ఏర్పడిన పదార్థాలు

★ ఖనిజాలు ఎన్ని రకాలు?

జ: 1) లోహ

2) అలోహ

3) ఇంధన

4) అణు ఇంధన ఖనిజాలు

★ ప్రపంచంలో ఇనుము అధికంగా ఉత్పత్తి చేసే దేశం?

జ: రష్యా

★ ఇనుము అధికంగా లభించే ప్రాంతాలు ఏవి?

జ: సింగ్భుమ్ (ఝార్ఖండ్), కియంజహర్, మయుర్‌భంజ్ (ఒడిశా), బైలదిల్లా, దుర్గ్, బస్తర్ (ఛత్తీస్‌గఢ్)

★ మాంగనీస్ అధికంగా ఎక్కడ దొరుకుతుంది?

జ: ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్

★ బంగారం అధికంగా ఎక్కడ లభ్యమవుతుంది?

జ: కర్ణాటక, ఆంధ్రప్రదేశ్

★ మానవుడు వాడిన తొలి లోహం ఏది?

జ: రాగి

★ సంగీత పరికరాలు, మిశ్రమ లోహాలకు వాడే లోహం?

జ: సీసం

★ రేకుల తయారీ; నౌకా, యుద్ధ పరికరాలకు వినియోగించే లోహం ఏది?

జ: ఆస్‌బెస్టాస్ (రాతినార)

★ సిమెంట్ తయారీకి వినియోగించేది ఏది?

జ: సున్నపురాయి

★ అణుశక్తి తయారీకి ఏ ఖనిజం వినియోగిస్తారు?

జ: యురేనియం

★ ఖేత్రి రాగి గనులు ఎక్కడ ఉన్నాయి?

జ: రాజస్థాన్

★ భారత్‌లో మొదటి అణువిద్యుత్ కేంద్రం ఏది?

జ: తారాపూర్

★ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంలో నిర్మించిన అణువిద్యుత్ కేంద్రం?

జ: రావత్‌భటా

**భారత్‌లో అణువిద్యుత్ కేంద్రాలు**

| అణువిద్యుత్ కేంద్రం | రాష్ట్రం | ఏర్పాటుచేసిన సంవత్సరం |
|---|---|---|
| తారాపూర్ | మహారాష్ట్ర | 1969, అక్టోబరు 28 |
| రావత్‌భటా | రాజస్థాన్ | 1973, డిసెంబరు 16 |
| కల్పకం | తమిళనాడు | 1984, జనవరి 24 |
| నరోరా | ఉత్తర్ ప్రదేశ్ | 1991, జనవరి 1 |
| కాక్రపార | గుజరాత్ | 1993, మే 6 |
| కైగా | కర్ణాటక | 2000, నవంబరు 16 |

| నేలలు | పంటలు |
|---|---|
| ఒండ్రు, డెల్టా | వరి |
| రేగడి | గోధుమ |
| ఎర్ర, నల్లరేగడి, ఇసుక | జొన్నలు |
| ఎర్రనేలలు | మొక్కజొన్నలు, రాగులు |
| నల్లరేగడి, ఒండ్రు | చెరకు |
| నల్లరేగడి | పత్తి |
| ఒండ్రు | జనుము |

రచయిత: దాసరి రాజేందర్